ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

పెద్దమందడి మండల కేంద్రం నుంచి ర్యాలీని ప్రారంభిస్తున్న ఆటోడ్రైవర్లు

పెద్దమందడి, ఫిబ్రవరి 16: తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆటోడ్రైవర్లు ఉపాధి కోల్పోయారని ప్రభుత్వం స్పందించి ఆటోడ్రైవర్లను ఆదుకోవాలని ఆటో డ్రైవర్ల మండల అసోసియేషన్ నాయకులు అన్నారు. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రం వరకు దేశవ్యాప్త బంద్‌లో భాగంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో గ్రామాలు, పట్టణాల్లో ఆటో డ్రైవర్లు నిరాశ్రయులుగా మారరన్నారు. అందుకని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటోడ్రైవర్లను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు నిరంజన్, రాజు, బషీర్, పాషా, అనిల్, మల్లయ్య, శ్రీను, శివాజీరావు, వెంకటయ్య, తిరుపతి, వాహిద్, వెంకటేశ్, విష్ణు, నర్సింహ, బాబు, నరేశ్, అంజి, భీష్మ, రామకృష్ణ, రాములు, సాయి, లక్ష్మయ్య, మహేశ్, వో లి, చెన్నయ్య, రమేశ్, దేవేందర్, పాండు, పుల్యనాయక్ ఉన్నారు.

ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, ఫిబ్రవరి 16: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు బంద్ నిర్వహించారు. మండలంలోని అలంపూర్ చౌరస్తా కూడళిలో కార్మికులు ప్లకార్డులను ప్రదర్శిస్తూ రోడ్డుపై నిరసన తెలిపారు.

ఆటో యూనియన్ మద్దతు

గోపాల్‌పేట, ఫిబ్రవరి 16 : దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌కు మండలకేంద్రంలో ఆటో కార్మిక సంఘం శుక్రవారం సంపూర్ణ మద్దతు తెలిపింది. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారిపై ఆటో యూనియన్ డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు.

నేడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు

వనపర్తి, ఫిబ్రవరి 16 : జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి స్వగృహంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం కేక్ కటింగ్, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు రమేశ్ గౌడ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, యువనాయకులు, మైనార్టీ నాయకులు, మహిళలు, సోషల్ మీడియా నాయకులు, బీఆర్ఎస్ వార్డు అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

చింతరేవుల అంజన్నకు అవభృత స్నానం

స్వామివారికికృష్ణా జలాలతో అవభృత స్నానంచేయి స్తున్నఅర్చకులు

ధరూరు, ఫిబ్రవరి 16 : పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామికి అర్చకులు కృష్ణా జలాలతో శుక్రవారం అవభృత స్నానం చేయించారు. దిగువ జూరాల పుష్కర ఘాట్ వద్దకు ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లి కృష్ణా జలాలతో అవబృత స్నానం చేయించి, ఉత్సవాలకు ముగింపు పలికారు. స్వామివారిని జెడ్పీ చైర్‌పర్సన్ దంపతులు ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి జాతర సందర్భంగా భీంపురం గ్రామస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం కబడ్డీ టోర్నీని ఏర్పాటు చేయగా జెడ్పీ చైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయులు గిరిరావు, ఆలయ ప్రధాన అర్చకులు చక్రపాణి జోషి పాల్గొన్నారు.

ఎంపీడీవోగా రమణారావు

చిన్నంబావి, ఫిబ్రవరి 16 : ఎంపీడీవోగా రమణారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఇన్‌చార్జి ఎంపీడీవోగా రవినారాయణ పనిచేశారు.

బహిరంగ ప్రకటన

4వ అదనపు జిల్లా జడ్జ్ కోర్టు, మహబూబ్‌నగర్
ఓఎస్.నెం.26/2023

జడ్జీస్ :
శ్రీమతి యం. చంద్రకళ ... వాది
మరియు
శ్రీమతి ఎస్. శమంతకమని మరియు ఇతరులు ... ప్రతివాదులు
పై కేసును శ్రీమతి యం. చంద్రకళ భర్త శ్రీ॥శ్రీ॥ వెంకటయ్య గౌడ్ గారు, జడ్చర్ల గ్రామ శివారులోని సర్వే నెం.356 లో గల భూమిలోని విస్తీర్ణము ఎ॥ 1-20 గుం॥ల భూమికి సంబంధించి సివిల్ దావా ఓ.ఎస్.ఎం.26/2023 కేసు వేయడం జరిగినది. ఇట్టి కేసులో ప్రతివాదులుగా చేర్చబడిన శ్రీమతి జ.సరిత భర్త సతీష్‌కుమార్, నివాసము ఇంటి నెం.6-4, మంగాయిగూడి, కొత్తకోట గ్రామం & మండలము, వనపర్తి జిల్లా గారిని పై కేసులో 30వ ప్రతివాదిగా చేర్చడం జరిగినది. పై వారికి కోర్టు ద్వారా సమన్స్ మరియు నోటీసులు అందకపోవడం వల్ల కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ బహిరంగ ప్రకటన ద్వారా పై కనబర్చిన ప్రతివాదులకు తెలియజేయడం ఏమనగా పై కేసు నందు తమరు ప్రత్యేకంగా గాని తాము నియమించుకున్న న్యాయవాది ద్వారా గాని ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా పైన తెలిపిన కోర్టు వారి ముందు తేది 26-02-2024 నాడు ఉదయం 10:30 గం॥లకు హాజరు కావాల్సిందిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయునైనది. కావున బహిరంగ ప్రకటనను పురస్కరించుకొని తేది 26-02-2024 నాడు కోర్టు ముందు హాజరు కాగలరని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
తేది:15-02-2024
టి. శ్రీనివాస్ గౌడ్, అడ్వకేట్,
ఇం.నెం.1-65/2, కోర్టు ఎదురుగా, జడ్చర్ల
మహబూబ్‌నగర్. సెల్:9848804679

ఎల్ వోసీ అందజేత

గద్వాల,ఫిబ్రవరి 16: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గద్వాల మున్సిపాలిటీలోని చింతలపేటకు చెందిన సత్యనారాయణకు మెరుగైన చికిత్స నిమిత్తం మంజూరైన రూ.లక్షా50వేల ఎల్‌వోసీని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అందజేశారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ సుభాన్, నాయకులు ధర్మ నాయుడు, వంశీ పాల్గొన్నారు.

తాసీల్దార్, డీటీ, ఆర్ఐ బదిలీ

మల్దకల్, ఫిబ్రవరి 16 : పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మండలంలో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. బదిలీల్లో భాగంగా శుక్రవారం తాసీల్దార్‌గా పనిచేస్తున్న హరికృష్ణ రాజోళికి బదిలీ అయ్యారు. అలాగే డిప్యూటీ తాసీల్దార్ సురేశ్ బాబు, అలంపూర్ మండలానికి బదిలీ అయ్యారు. ఇతని స్థానంలో గద్వాల నాయబ్ తాసీల్దార్ ఝాన్సీరాణి ఇక్కడికి వస్తున్నారు. అలాగే ఆర్ఐ రామకృష్ణ ఆలంపూర్‌కు బదిలీ అయ్యారు.

అయిజ తాసీల్దార్ బదిలీ

అయిజ, ఫిబ్రవరి 16: అయిజ తాసీల్దార్ సాహెదాబేగంను కేటీదొడ్డికి బదిలీ చేస్తూ శుక్రవారం కలెక్టర్ సంతోష్ ఉత్తర్వులు జారీ చేశారు. వడ్డేపల్లి తాసీల్దార్ జ్యోతిని అయిజకు బదిలీ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
MOGULANNA S/o **DHARMANNA**, House No. 4-33-1, Garlapadu Villege, Dharoor Mandal, Jogulamba Gadwal Dist, I have changed my name as **MADAN**

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794

కేంద్రం విధానాలపైస ంఘటితంగా పోరాడాలి

గద్వాల జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు

ఆత్మకూరు/పెబ్బేరు, ఫిబ్రవరి 16 : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్పొరేట్, మతతత్వ వ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాడాలని వివిధ వామపక్ష పార్టీల అనుబంధ కార్మిక, కర్షక సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. శుక్రవారం దేశవ్యాప్త గ్రామీణ భారత్‌బంద్ సందర్భంగా ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం, ఐఎఫ్‌టీయూ, ఏఐకేఎస్, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. తాసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మెను ప్రారంభించి అనంతరం ర్యాలీగా గాంధీచౌక్ చేరుకొని మానవహారంగా ఏర్పడి రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకుడు శ్రీహరి, సీపీఐ మండల కార్యదర్శి రాబర్ట్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి హనుమంతు, ఐఎఫ్‌టీయూ నాయకులు రాజు, బీడీ కార్మిక సంఘం కార్యదర్శి చెన్నయ్య, రైతు సంఘం జిల్లా నాయకుడు వెంకటయ్య, ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, జీపీ, మున్సిపల్ వర్కర్ల సంఘాల ప్రతినిధులు, మార్కెట్‌యార్డ్ హమాలీ సంఘం, ఉపాధి కూలీలు పాల్గొని సమ్మెను విజయంతం చేశారు.

అమరచింత మండలంలో..

అమరచింత, ఫిబ్రవరి 16 : కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా బీఆర్ఎస్, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూసీ, టీఎన్‌టీయూసీ కార్మిక సంఘాలు, తెలంగాణ రైతు సంఘం, రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో భ్యారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం నాలుగు లేబర్ కోడ్ చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పాత బస్టాండ్ ఆవరణలో నడ్డిరోడ్డుపై ఆందోళన చేశారు.

బీజేపీ విధానాలను ప్రతిఘటిద్దాం

వడ్డేపల్లి, ఫిబ్రవరి 16: కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి అన్నారు. దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా శాంతినగర్‌లో శుక్రవారం ఆయా శాఖల కార్మికులతో వడ్డేపల్లి మండల కార్యదర్శి సంజీవరాజు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాల్గొని మాట్లాడారు. అనంతరం ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు పరంజ్యోతి, జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, యూటీఎఫ్ జిల్లా నాయకులు తిలక్, భీమన్న, అంగన్‌వాడీ టీచర్లు, మున్సిపల్, భవన నిర్మాణ, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొ న్నారు.

వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల, ఫిబ్రవరి 16 : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కృష్ణయ్య, మహబూబ్ పాషా, మౌలాలీ, మురళి పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, ఫిబ్రవరి 16 : మండలకేంద్రంతోపాటు కేతేపల్లి, రేమద్దులలో సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వేర్వేరుగా రాస్తారోకో, నిరసన చేపట్టారు. ఈసందర్భంగా రైతుసంఘం రాష్ట్ర నాయకుడు ఎండీ.జబ్బార్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కాకం బాలస్వామి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వేణు, వెంకటయ్య, దేవేందర్, శ్రీరాం, కుర్మయ్య, కాకం కాశన్న తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, ఫిబ్రవరి16 : కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించి నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం దేశ వ్యాప్త కార్మికుల సమ్మె సందర్భంగా ప్రభుత్వ పాఠశాల నుంచి చౌరస్తా వరకు ర్యాలీ చేసి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, నిక్సన్, బోయేజ్, నరేందర్ రెడ్డి, బాల్‌రెడ్డి, చంద్రశేఖర్, ఆనంద్‌రాజ్, భాగ్య, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అయిజ మండలంలో..

అయిజ, ఫిబ్రవరి 16: సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్, హమాలీ కార్మికులు శుక్రవారం పట్టణంలోని కర్నూల్ చౌరస్తా నుంచి మార్కెట్ యార్డు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం విధానాలపై ఐక్య పోరాటం

గద్వాల, ఫిబ్రవరి16 : కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటం చేద్దామని ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘాల నాయకులు ఆంజనేయులు, వీవీ నర్సింహా, కృష్ణ పిలుపు నిచ్చారు. దేశ వ్యాప్తంగా కార్మికుల సమ్మె, గ్రామీణభారత్ బంద్ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని నల్లకుంట, రాజీవ్‌మార్గ్, పాతబస్టాండ్, గాంధీచౌక్ మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఆశన్న, పద్మ, ప్రవీణ్, నాగరాజు, అంజి, గట్టన్న, సీతారాములు, పద్మకాంతమ్మ, కార్తీక్, హరీశ్ , రాజు, నాగరాజు, కర్రెప్ప, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘం నేతలు

ఆత్మకూర్: రాస్తారోకోలో మాట్లాడుతున్నా యకులు

శాంతినగర్‌లో ర్యాలీని ర్వహిస్తున్న కార్మికులు

పొదుపుపై అవగాహన ఉండాలి

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 16 : పోలీస్ సిబ్బంది విధి నిర్వహణతోపాటు కుటుంబ భవిష్యత్, పిల్లల చదువుల కోసం కొంత జీతాన్ని ఫైనాన్షియల్ ప్లానింగ్ చేసుకొని పొదుపు చేసుకోవాలని సాయుధ దళ డీఎస్పీ నరేందర్ రావు సిబ్బందికి సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి సేవింగ్‌పై ఎస్పీ రితి రాజ్ అదేశాల మేరకు హెచ్‌డీఎఫ్‌సీ సూచనల మేరకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధికారులు సతీశ్ , సాయుధ దళ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 16 : విద్యుదాఘాతంతో యువకుడు మృతిచెందిన ఘటన శుక్రవారం మండలంలోని షాపూర్‌లో చోటుచేసుకున్నది. గ్రామస్తులు కథనం ప్రకారం షాపూర్ గ్రామానికి చెందిన శివకుమార్ (18) గాలిపటం ఎగురవేస్తుండగా ఇంటి వెనకిభాగంలో ఉన్న చెట్టుకొమ్మకు తట్టుకున్నది. గాలిపటాన్ని తీసేందుకు చెట్టుపైకి ఎక్కి గాలిపటాన్ని తీస్తుండగా చెట్టుపై ఉన్న విద్యుత్ తీగలు తగలడంతో విద్యుత్ షాక్‌తో మృతిచెందినట్లు చెప్పారు.

విద్యార్థులకు అవగాహన

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 16: జిల్లా కేంద్రంలోని మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు మహిళలకు రక్షణ కల్పించే పలు కేంద్రాలపై జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రామ మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు బేటీ పడావో బేటీ బచావో, భరోసా కల్పించే కేంద్రాలు షీహబ్, సఖి నిర్వహణ, భరోసా కేంద్రాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ భాస్కర్, శ్రీవాణి, సలోమి, సుమ, భరోసా, షీ టీమ్, సఖి కేంద్రాల నిర్వాహకులు శిరీష, శ్రీనివాస్, సైదా, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు అభినందనలు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 16 : ఆర్టీసీ బస్సు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న జయరాములును శుక్రవారం ఆర్టీసీ డిపో మేనేజర్ వేణుగోపాల్, సహాయ మేనేజర్ దేవేందర్ గౌడ్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ పెద్దమందడి మండలానికి చెందిన డ్రైవర్ జయరాములు 27సంవత్సరాల 6నెలలుగా ఆర్టీసీ డ్రైవర్‌గా సురక్షిత డ్రైవింగ్ చేస్తూ ప్రజలకు సేవలందించారని, ప్రమాదరహిత దినోత్సవం సందర్భంగా ఆయనను సన్మానించినట్లు డీఎం తెలిపారు. సన్మానించిన వారిలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు దామోదర్‌రెడ్డి, ఇతర సిబ్బంది ఉన్నారు.

బాలుర హాస్టల్ పరిశీలన

ధరూరు, ఫిబ్రవరి 16 : పదోతరగతి విద్యార్థులకు మంచి వనరులు సమకూర్చి ఉత్తీర్ణత శాతాన్ని పెంచే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని డీసీఈబీ స్పెషల్ ఆఫీసర్ ప్రతాపరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బాలుర వసతి గృహం, కస్తూర్బా బాలిక పాఠశాలను శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమం లో సీఆర్‌పీ నర్సింహులు, ఎస్‌వో యాదమ్మ, వార్డెన్ నర్సింహులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

గద్వాల రూరల్, ఫిబ్రవరి16 : జములమ్మ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించి భక్తులకు మెరుగైన సేవలు అందించాలని ఆర్డీవో చంద్రకళ అన్నారు. కలెక్టరేట్‌లో పోలీస్, మున్సిపాలిటీ, ఎలక్ట్రిసిటి, మత్స్యశాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్, ఆరోగ్యశాఖతోపాటు ఆలయ ఈవో పురేందర్‌తో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జములమ్మ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఈవో పురేందర్ అధికారులకు వివరించారు. అనంతరం ఆర్డీవో జములమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

● జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, ఫిబ్రవరి 16 : ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసేలా విధులు నిర్వర్తించాలని నూతనంగా పౌరసంబంధాల అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎండీ.అరీపుద్దీన్‌ను కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. ఇక్కడ సమాచార శాఖ అధికారిగా పని చేస్తున్న చెన్నమ్మ వికారాబాద్ జిల్లాకు బదిలీ కాగా అక్కడ పనిచేసిన అరీపుద్దీన్ డీపీఆర్‌వోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో సమావేశమై జర్నలిస్టుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

కలెక్టర్‌నుకలి సినడీ పీఆర్‌వో

వేసవిలో తాగునీటిసమ స్యత లెత్తొద్దు

● వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, ఫిబ్రవరి 14 : వేసవిదృష్టా జిల్లాలోని ఏ గ్రామ పంచాయతీలో తాగు నీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రత్యేకాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఏ సమస్యలున్నాయో వాటిని గుర్తించి యుద్ధప్రాతిపదికన 19 వతేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వాటిని పరిశీలించి మొదటి స్థాయి నమోదు పూర్తి చేయాలన్నారు. దీనికి సంబంధించి చివరి తేదీ అంటూ ఏదీ లేదని తెలిపారు. కార్యక్రమంలో అదనపు లోకల్ బాడీస్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఆర్డీవో ఉమాదేవి, జెడ్పీ సీఈవో యాదయ్య, అదనపు డీఆర్డీవో నాగేంద్ర పాల్గొన్నారు.

ముందస్తు చర్యలు తీసుకోవాలి

చిన్నంబావి, ఫిబ్రవరి 16 : గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. మండలంలోని బెక్కెం, వెలుగొండ గ్రామాల్లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకర్లను ఎంపీడీవో రమణరావుతో కలిపి శుక్రవారం పరిశీలించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షన్ భగీరథ ట్యాంకర్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, పైకప్పులు లేని ట్యాంకర్లపై కప్పులు వేయాలన్నారు. అదేవిధంగా నర్సరీల్లోని మొక్కల పెరుగుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రామస్వామి, ఏపీవో ధనుంజయరాజ్ పాల్గొన్నారు.

వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

● వనపర్తి జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్

కొత్తకోట, ఫిబ్రవరి 16 : దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి వాస్తవాలు తెలుసుకోకుండా అసెంబ్లీలో మాట్లాడితే ఎలా, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి నియోజకవర్గ ప్రజలకు తెలుసని జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ ఎద్దేవా చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ప్రభుత్వ పాలకులు పట్టించుకోలేదని విద్య, వైద్యంపై నిర్లక్ష్యం చేశారని ఎమ్మెల్యే శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడటాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఖండించారు. ఎంపీడీవో కార్యాలయంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెడ్పీవైస్ చైర్మన్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హయాంలోనే దేవరకద్రలో 100పడకల దవాఖాన కోసం జూలై 27, 2023న రూ. 35కోట్లు, అలాగే కొత్తకోటలో 30 పడకల దవాఖాన కోసం సెప్టెంబర్ 23న రూ. 5.75కోట్ల నిధులు మంజూరు చేయించారన్నారు. అన్ని అనుమతులతో అక్టోబర్ 4న నాటి మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించినట్లు గుర్తు చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడితే నిజం అబద్ధం అవుతుందా అని ప్రశ్నించారు. మంజూరైన నిధులతో పనులు పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు విశ్వేశ్వర్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బాలనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేశ్, సంజీవుడు, వినోద్‌సాగర్, నాగరాజు ఉన్నారు.

మాట్లాడుతున్నజెడ్పీవైస్‌చైర్మన్,ఎం పీపీ

భక్తిశ్రద్ధలతో రథ సప్తమి వేడుకలు

అలంపూర్/ ఉండవెల్లి, ఫిబ్రవరి 16: అలంపూర్‌లోని సూర్యనారాయణ స్వామి ఆలయం, ఉండవెల్లి మండలం పుల్లూరులోని సూర్యనారాయణ స్వామి ఆలయాల్లో శుక్రవారం రథసప్తమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య నారాయణ స్వామి ఆలయాన్ని సర్వాంగా సుందరగా అలంకరించారు. వేడుకల్లో భాగంగా ఆలయంలో ఉదయం నుంచి ఆదిత్య హృదయ పారాయణాలు, ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు పుష్పార్చనలు నిర్వహించారు. ఆలయ గర్భాలయాన్ని పూల తోరణాలు, విద్యుద్దీపాలతో అలంకరించారు. సూర్య నారాయణ స్వామి ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. ఆలయంలో భక్తుల పేరిట ప్రత్యేక పూజల్లో భాగంగా దర్బార్ సేవ, ఆరోగ్యం కోసం పారాయణాలు కూడా చేశారు. తెల్ల జిల్లెడు పత్రాలతో అర్చనలు జరపడం ప్రత్యేకంగా నిలిచింది. సూర్యప్రభ వాహనంపై రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పురేందర్‌కుమార్, ఆలయ పాలక మండలి సభ్యులు, సిబ్బంది చంద్రశేఖరాచారి,